## క్లుప్తంగా

### పంచాయతీ నిర్మాణానికి భూమిపూజ



మరికల్: మండలంలోని పెద్దచింతకుంటలో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి బుధవారం సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి భూమిపూజ చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 20 లక్షలతో పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు. ఆరునెలల్లోపు పనులు పూర్తిచేసి కొత్తభవనం ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో విండో అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్, ఎంపీటీసీ మంజుల, గట్టన్న, బాలచంద్రి, మల్లేష్, యశోద, నర్సింహులు, మహేష్, భగవంతురెడ్డి పాల్గొన్నారు.

### పుస్తకాల పంపిణీ

ఊట్కూరు: విద్యార్థులు కష్టపడి చదవాలని, మంచి మార్కులు సాధించాలని హెచ్‌ఎం సురేష్ అన్నారు. బుధవారం మండలంలోని బాలుర ఉన్నతపాఠశాలలో ఉచితంగా విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పట్టుదలతో చదివి ముందుకెళ్లాని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులు వెంకట్‌రాములు, అబ్జల్, అశోక్‌కుమార్, నర్సింహ పాల్గొన్నారు.

### 108 వాహనంలో మహిళ ప్రసవం



మక్తల్: ఓ నిండు గర్భిణిని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో 108 వాహనంలో ప్రసవం జరిగింది. మండలంలోని పంచదేవ్‌పాడు గ్రామానికి చెందిన మేకలి జయశ్రీ నిండుగర్భిణి ఆమెను ప్రసవంకోసం మంగళవారం రాత్రి 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రసవం జరిగింది. మేకలి జయశ్రీ పండంటి మగబిడ్డను జన్మనిచ్చింది. తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారని ఈఎంటీ చంద్రశేఖర్, పైలెట్ తిరుమలేష్, ఆశాకార్యకర్త రాధా తెలిపారు.

### తహసీల్దార్‌కు వినతి



మక్తల్: తప్పులు లేకుండా ఓటరు జాబితాను సరిచేయాలని, కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. బీఎల్‌ఓలకు కొత్త ఓటర్లను నమోదుచేసే దరఖాస్తులను ఇచ్చిన ఓటర్ జాబితాల్లో పేరులేకపోవడం, చనిపోయిన వారిని ఓటరు జాబితానుంచి తొలగించకపోవడం, దరఖాస్తులు ఇచ్చిన సరిచేయకపోవడం సత్వరమే చర్యలు చేపట్టాలని కోరారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహులు, రవికుమార్, కట్ట వెంకటేష్, గుంతలి రవికుమార్, గోవర్ధన్, రాము, అబ్రోద్దిన్, ఓబులేస్ నర్సింహ, అంజప్ప, నర్సింహులు పాల్గొన్నారు.

### వైభవంగా శివపార్వతుల కల్యాణం



కోస్గి: పట్టణంలో నీలకంఠస్వామి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా శివపార్వతుల కళ్యాణం వైభవంగా బుధవారం కొనసాగింది. చింతపూరి మఠాధిపతి నందీశ్వరస్వామి ఆధ్వర్యంలో నీలకంఠస్వామికి పంచామృతాభిషేకం చేశారు. పట్టణంలో ఆంజనేయస్వామి ఆలయం నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చి మొదటగా గణపతిపూజ, స్వస్తివాచకం, విగ్రహాల అభిషేకం, ఎదురుకోళ్లు, కళ్యాణం నిర్వహించారు. కళ్యాణానికి ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీషా, శ్రీనివాస్, బాలేష్, ఓం ప్రకాష్, ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ సలీం, వార్లవిజయ్‌కుమార్, బెజ్జురాములు, అన్న కిష్టప్ప హాజరైయ్యారు. సమాజం పెద్దలు బుడ్డప్ప, బుగ్గప్ప, లక్ష్మీనారాయణ, ఉమాశంకర్, దోమ భరత్, శేఖర్, సత్యకుమార్, మల్లికార్జున్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

### అంజలికి సన్మానం

నారాయణపేట రూరల్: జిల్లానుంచి ఆర్మీకి ఎంపికైన తొలిమహిళ అంజలికి బుధవారం ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి తనక్యాంప్ కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా డిగ్రీ విద్యను అభ్యసించిన స్ఫూర్తికళాశాలలో యాజమాన్య సభ్యులు, అధ్యాపకులు ఆమెకు శాలువాతో సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ పద్మ, సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# చంద్రయాన్ సక్సెస్‌తో సంబరాలు

మరికల్: చంద్రయాన్-3 విజయవంతం కావడంతో మండలంలో బుధవారం సంబరాలు నిర్వహించారు. గ్రంథాలయ ఆవరణలో చంద్రయాన్ ప్రయోగం తిలకించేందుకు ఏర్పాట్లుచేశారు. ప్రయోగం విజయవంతం కావడంతో బాణాసంచా కాల్చి భారత్‌మాతకు జై అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో రాజేష్, రవి, రవికిరణ్, మల్లికార్జున్, శేఖర్, తిరుపతయ్య, రాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: చంద్రయాన్-3 సురక్షితంగా ల్యాండింగ్ కావడం సంతోషకరమని నేరడగం సిద్ధలింగేశ్వర విద్యాలయం మహాస్వాములు అన్నారు. అదేవిధంగా స్థానిక బస్టాండ్ చౌరస్తాలో గ్రామపెద్దలు, యువకులు, బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.

ఊట్కూరు: మండలంలోని సరస్వతీ శిశుమందిర్ విద్యార్థులు బుధవారం చంద్రయాన్ అక్షరమాలలో కూర్చొని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం భీంరాజు మాట్లాడుతూ.. చంద్రయాన్-3 విజయవంతం కావడం సంతోషకరమన్నారు. అలాగే పెద్దజట్రం పాఠశాలలో విద్యార్థులు చంద్రయాన్ అక్షర రూపంలో కూర్చొని శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, సీతారాములు, బసవరాజు, అనీల్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



మాగనూర్‌లో చంద్రయాన్-3 ఆకారంలో విద్యార్థులు

ధన్వాడ: చంద్రయాన్-3 విజయవంతంగా ల్యాండ్ కావడంతో మండలంలో బీజేపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడారు.. చంద్రయాన్‌ని విజయవంతం చేసిన శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సురేందర్, ఉమేష్, సుదర్శన్, ఉదయభాను ఉన్నారు.

మక్తల్: చంద్రయాన్-3 విజయవంతం కావడంతో మండలంలోని జక్లేర్‌లో అంతర్‌రాష్ట్ర రహదారి వద్ద సంబరాలు నిర్వహించారు.

దామరగిద్ద: మండలంలోని క్యాతన్‌పల్లి, కాన్‌కుర్తి తదితర గ్రామాల్లో ఆలయాల్లో ధూపదీప నైవేద్య పథకం అర్చకులు చంద్రయాన్ -3 విజయవంతం కావడంతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అర్చక సంఘం నాయకులు జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

కోస్గి: పట్టణంలోని వేదా ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం ప్రదర్శించిన చంద్రాయాన్-3 విన్యాసం ఆకట్టుకుంది.



మక్తల్‌లో..



మరికల్‌లో విజయోత్సవంలో పాల్గొన్న యువకులు



ధన్వాడలో విజయోత్సవ సంబరాల్లో బీజేపీ నాయకులు




కోస్గిలో చంద్రయాన్-3 ఆకారంలో వేదా ఉన్నత పాఠశాల విద్యార్థులు

## పేట ఎక్సైజ్ సీఐగా బి.కవిత



నారాయణపేట: పేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బి.కవితను నియమిస్తూ బుధవారం డిప్యూటీ కమిషనర్ కేఏబీ శాస్త్రీ ఉత్తర్వులను జారీచేశారు. ఆమె ఇదివరకు పేట బార్డర్ మోబైల్ పెట్రోలింగ్ పార్టీ సీఐగా విధులు నిర్వర్తించారు. బదిలీపై పేటఎక్సైజ్ సర్కిల్ ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలను చేపట్టనున్నారు. ఇదివరకు విధులు నిర్వర్తించిన సీఐ వై.నాగేందర్‌ను డీపీఓ కార్యాలయంలో రిపోర్టుచేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

## ఉచిత వైద్యశిబిరం విజయవంతం



నారాయణపేట రూరల్: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మధుమేహ పరీక్ష శిబిరం విజయవంతమైంది. స్థానిక శ్రీ సాయి ఆస్పత్రి ఆవరణలో జనరల్ ఫిజిషియన్ డాక్టర్ గందె కార్తిక్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి దాదాపు 150మంది పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్‌గవర్నర్ హరినారాయణబట్టడ్, వెంకటయ్య, సాయినాథ్, రవికుమార్‌గౌడ్, జనార్దన్, ఆత్మారాం, గందె ఉమాకాంత్ పాల్గొన్నారు.

## చేవేళ్ల సభను విజయవంతం చేయాలి



కోస్గి: ఈ నెల 26న చేవేళ్ల నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్న కాంగ్రెస్ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. రానున్న ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న ఈ సభకు పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గె ముఖ్యఅతిథిగా హాజరై ఎస్సీ, ఎస్టీలకోసం పార్టీ ఆదేశాలమేరకు డిక్లరేషన్ ప్రకటిస్తారన్నారు. నియోజకవర్గంలో సభకు సంబంధించి సన్నాహక సమావేశం ఏర్పాటుచేశామని, అధిక సంఖ్యలో చెవేళ్ల సభకు గ్రామస్థాయి నుంచి తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.టీపీసీసీ మెంబర్ వార్ల విజయ్‌కుమార్, మండల అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు, గోవర్ధన్‌రెడ్డి, నాగులపల్లి నరేందర్ పాల్గొన్నారు.

# బీజేపీని అధికారంలోకి తీసుకొద్దాం

● కర్ణాటక ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



మాట్లాడుతున్న కర్ణాటక ఎమ్మెల్యే కిరణ్ కుమార్

మద్దూరు: తెలంగాణ రాష్ట్రంలోని బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం చేపట్టినా పథకాలు గురించి వివరిస్తూ బీఆర్ఎస్ ఎన్నికల్లో ఇచ్చినహామీలను ఎండగడుతూ ప్రచారం చేయాలని కర్ణాటక రాష్ట ఉడిపి జిల్లా కుందాపూర్ ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బుధవారం మండలంలోని షాగార్డెన్‌లో బుధవారం కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. దేశంలో అవినీతి రహిత, ఉగ్రవాద నిర్మూలన కేవలం బీజేపీతోనే సాధ్యమన్నారు. నియోజకవర్గంలో బీజేపీ విజయం సాధించడానికి ప్రతి కార్యకర్త కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మదన్, నాయకులు శంకర్, సుధాకర్‌రెడ్డి, వెంకటయ్య, చందుగౌడ్, భవాని, ఆంజనేయులు, హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

**మక్తల్‌లో బీజేపీజెండా ఎగురావేస్తాం**

నర్వ: మక్తల్ నియోజకవర్గంలో బీజేపీ జెండాను ఎగురవేస్తామని కర్ణాటక బీజేపీ ఎమ్మెల్సీ హేమలత నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గసభ్యుడు జలంద్రరెడ్డి ఆధ్వర్యంలో ప్రధానిమోదీ చేపట్టిన అసెంబ్లీ ప్రవాస్‌యోజన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగినగుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒకే గూటికి చెందిన పార్టీలని అన్నారు. రాష్ట్ర కార్యవర్గసభ్యుడు మాదిరెడ్డి జలంద్రరెడ్డి, బీజేపీ ప్రధాన కార్యదర్శి భాస్కర్, అసెంబ్లీ కన్వీనర్ కర్నిస్వామి, మండల అధ్యక్షుడు మాదిరెడ్డి రవీందర్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వావిలా రవికుమార్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

# పేటలో ముదిరాజ్‌ల నిరసన



పేటలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నారాయణపేట: ముదిరాజ్‌లకు బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యేగా పోటీచేసేందుకు ఏవరికి టికెట్ ఇవ్వకపోవడంతో నిరసనవ్యక్తం చేస్తూ బుధవారం స్థానిక ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో అంబేద్కర్‌విగ్రహానికి జలాభిషేకం, వినతిపత్రం సమర్పించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్ శాసనసభ సీట్లలో ముదిరాజ్‌లకు ఒక్కసీటు కేటాయించకపోవడంతో అసంతృప్తిని వ్యక్తంచేశారు. అన్నిరాజకీయ పార్టీలు సమాలోచనలు చేసి నియోజకవర్గాల్లో పోటీచేసేందుకు ముదిరాజ్‌లకు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రకటించిన 115సీట్లలో ముదిరాజ్‌లకు ఏ ఒక్క సీటు ప్రకటించకపోవడాన్ని రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజ్‌లు ఒకసారి అలోచించాలని విజ్ఞప్తిచేశారు. వెంకట్రాములు, ఓం ప్రకాశ్, సత్యనారాయణ, సంజీవ్‌ప్రకాశ్, నర్సింహులు, హన్మంతు పాల్గొన్నారు.

**టికెట్ కేటాయించిన పార్టీకే మద్దతు..**

మక్తల్: తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్‌లకు టికెట్ కేటాయించిన వారికే పూర్తి మద్దతు ఉంటుందని రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి రిషికుమార్ అన్నారు. బుధవారం మండలంలోని నల్లజానమ్మ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన ముదిరాజ్ సంఘం నాయకుల సమావేశంలో మాట్లాడారు.. బీఆర్ఎస్ 115 అసెంబ్లీ స్థానాలకు ఒక్క ముదిరాజ్‌లకు టికెట్ ఇవ్వలేదని, ప్రతి రాజకీయ పార్టీ ముదిరాజ్‌లకు టికెట్ కేటాయిస్తే ఆ పార్టీకే మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సేలేటి వెంకటేష్, బాజీ సర్పంచ్ తిమ్మప్ప, శ్రీనివాసులు, వాకిటి శ్రీహరి, లక్ష్మీనారాయణ, నీరటి లక్ష్మీనారాయణ, రవికుమార్, రామలింగప్ప, నర్సింహులు, ఆంజనేయులు, మాద్వార్ సుగురప్ప, శేఖర్ పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ సేవలను విస్తృతం చేయాలి

నారాయణపేట రూరల్: పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు అవసరమైన సేవలను అందించేందుకు లయన్ సభ్యులు ముందుండాలని డిస్ట్రిక్ట్ గవర్నర్ హరినారాయణ్‌బట్టడ్ అన్నారు. స్థానిక ఓప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం రాత్రి నిర్వహించిన 'లయన్స్‌క్లబ్ ఆఫ్ నారాయణపేట' ఇన్‌స్టాలేషన్‌కు వారు హాజరై మాట్లాడారు. గతంలో ఎన్నో సహాయ కార్యక్రమాలను చేపట్టిందని, సభ్యుల సహకారంతో మరింత సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా ఊట్కూర్ ఎంఈఓ వెంకటయ్య ఎన్నికకాగా రెండోసారి సెక్రెటరీగా పీఈటీ సాయినాథ్, కోషాధికారిగా వ్యాపారి రవికుమార్‌గౌడ్ నియమితులయ్యారు. కార్యక్రమంలో లయన్ రాజ్‌గోపాల్‌రెడ్డి, కోటేశ్వర్‌రావు, మొల్గాన్‌జనార్ధన్, ఎంవీచారీ, నర్సింహారావు సగరి, జగన్మోహన్‌రెడ్డి, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ చంద్రుమెదక్, సరాఫ్‌నాగరాజు, శేర్‌కృష్ణారెడ్డి, కన్నజగదీష్, తిరుపతి, సచిన్‌మంగల్గి, యాద్గీర్ జనార్ధన్‌రెడ్డి, దోమసుధాకర్ పాల్గొన్నారు.

# ఆశావర్కర్లకు రూ.18వేల జీతం ఇవ్వాలి



ధర్నాలో మాట్లాడుతున్న వెంకట్రామరెడ్డి

నారాయణపేట: గ్రామాలలో గౌరవ వేతనంతో పనిచేస్తున్న ఆశావర్కర్లకు రూ.18వేల జీతం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు వెంకట్రామరెడ్డి, బాల్‌రాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశావర్కర్లతో ప్రభుత్వం వెట్టి చేయించుకుంటుందని ఆరోపించారు. శ్రమకు తగ్గ వేతనం ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కంటివెలుగు సర్వేలకు కూడా ఇప్పటి వరకు డబ్బులు ఇవ్వకపోవడం ఆవేదనకు గురి చేస్తుందని తెలిపారు. కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి పోరాడిన ఆశావర్కర్లను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ నెల 26న అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట ధర్నా, 29న ఎమ్మెల్యేల ఇండ్ల ఎదుట ధర్నాచేస్తామని తెలిపారు. కలెక్టర్ ఆదేశాలమేరకు పేట మండల తహసీల్దార్ ధర్నాకు వచ్చి వినతిపత్రాన్ని స్వీకరించారు. ఈ ధర్నాకు కాంగ్రెస్ జాతీయనాయకులు సుజేంద్రశెట్టి, జిల్లా నాయకులు ఇర్ఫాన్ మద్దతు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఆశాకార్యకర్తల జిల్లా అధ్యక్షురాలు బాలమణి, కార్యదర్శి గౌరమ్మ, ఆశాకార్యకర్తలు విజయలక్ష్మి, జ్యోతి, అనురాధ, బెరినాబేగం, శశికళ, స్వాతి, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గోశాల నిర్మాణానికి భూమి పూజ

కృష్ణా: మండంలోని గుడెబల్లూర్‌లో బుధవారం లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ పరిసరాల్లో గోశాల నిర్మాణానికి సర్పంచ్ మహాదేవమ్మ, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీనారాయణ, వెంకటేష్ ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో గోశాల నిర్మాణానికి అఖిల పక్షాలు తమ సంపూర్ణ సహకారం అందించడంతోపాటూ ఇందుకుగా ను ఓ ప్రత్యేక కమిటీని వేశారన్నారు. గోశాల నిర్మాణం పూర్తిగా కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చిదానంద్, వాసు, కాశి, గ్రామప్రముఖులు గజ్జి ఆంజనేయులు, సిద్రాంరెడ్డి, కృష్ణామూర్తి, రైస్‌మిల్ సిద్రామప్ప, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీకి హర్షవర్ధన్‌రెడ్డి దరఖాస్తు



స్టేషన్ మహబూబ్‌నగర్: పేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌కు దరఖాస్తు అందజేశారు.

# రైతు రుణమాఫీపై సభలో గందరగోళం



రుణమాఫీపై ఆందోళన వ్యక్తంచేస్తున్న సర్పంచ్ గోవర్ధన్

మరికల్: ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీకి సంబంధించిన నింబంధనలు గందరగోళంగా ఉన్నాయని మండల సమావేశంలో సభ్యులు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ శ్రీకళ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. సభ ప్రారంభం కాగానే కొందరు అధికారులు సమావేశానికి రాకుండా డుమ్మాకొట్టడంపై వారి తీరుపై ఎంపీపీ అసహనం వ్యక్తంచేశారు. ముందుగా పాఠశాలల్లో నెలకొన్న ప్రధాన సమస్యలపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సభలో ఎంపీపీ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే పస్పులవద్ద నిర్మిస్తున్న కస్తూర్బాపాఠశాల పనుల నత్త నడకన సాగడమే కాకుండా కాంట్రాక్టర్ పత్తలేకుండా పోవడంతో పనులు నిలిచిపోయినట్లు సభ్యులు ఆందోళన వ్యక్తంచేశారు. దీంతోపాటు ఇటీవల ప్రభుత్వం మాఫీచేసిన రుణమాఫీ రూ. లక్ష వరకు మాఫీ కాకపోవడమే కాకుండా నింబంధనలు అర్థంకాక రైతులు గ్రామాల్లో తమను నిలదిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు ఆందోళన వ్యక్తంచేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. కస్తూర్బా నిర్మాణాలు సకాలంలో పూర్తిచేసేందుకు ఈ విషయాన్ని కలెక్టర్‌తో చర్చిస్తామన్నారు. అలాగే మండలంలో ఎంతమందికి రుణాలు మాఫీచేశారనే విషయంతోపాటు మాఫీకాని రైతుల వివరాలను వ్యవసాయశాఖ అధికారులు నివేదిక అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్‌చైర్‌పర్సన్ సురేఖ, ఎంపీడీఓ యశోదమ్మ, తహసీల్దార్ సునిత, వైస్ ఎంపీపీ రవి, సంపత్ పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణకు సహకరించాలి



కోస్గి: పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అఖిలపక్షనాయకుల సమావేశంలో మాట్లాడారు.. రోడ్డు విస్తరణలో 60శాతం ఇళ్లుకోల్పోయినవారికి ఇంటిస్థలం ఇస్తామని తెలిపారు. ఆలయాలు, ప్రార్థన స్థలాలు ఉన్నాయని గుర్తుచేశారు. పట్టణంలో 25ఫీట్ల రోడ్డు విస్తరణకు అన్నివర్గాల వారు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శిరిషా, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే రాక

మాగనూర్: గురువారం మండలానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి రానున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓబ్లాపూర్ గ్రామానికి ఎమ్మెల్యే నిధులు రూ. 15 లక్షలతో రోడ్డుపనులకు భూమిపూజతో పాటు మధ్యాహ్నం 3గంటలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కులు అందజేస్తారన్నారు. మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, సకాలంలో విచ్చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నేడు సామాజిక తనిఖీ సభ

దామరగిద్ద: ఉపాధిహామీ పథకంలో గత 2021 సెప్టెంబర్ 1 నుంచి 2023 మార్చి 31వరకు రూ. 4.31 కోట్ల నిధులతో చేపట్టిన 1383 పనులపై గతవారం రోజులుగా సామాజిక తనిఖీ బృందం నిర్వహించిన సామాజిక బహిరంగ సభను గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ విజయలక్ష్మి తెలిపారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, హాజరై సామాజిక తనఖీ అంశాలపై చర్చించాలని కోరారు.

## ముగిసిన ఉన్నతి శిక్షణ కార్యక్రమం



ధన్వాడ: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో రెండురోజులపాటు నిర్వహించిన ఉన్నతి శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. 7 నుంచి 10వ తరగతి విద్యార్థులు ఉత్తమమైన మార్కులు సాధించే విధంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలని అనే విషయంపై శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ విద్యాసాగర్, ఈశ్వరయ్య డీఆర్‌పీలు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు ప్రీ స్కూల్‌పై శిక్షణ



మక్తల్: అంగన్‌వాడీ కేంద్రాల్లోకు వస్తున్న చిన్నారులకు ఆటపాటలతో విద్యను అందించేందుకు బుధవారం మండలంలోని మాద్వార్ రైతువేదిక వద్ద ప్రీ స్కూల్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మహేశ్వరి మాట్లాడుతూ.. టీచర్లకు శిక్షణ ఇవ్వడంతో పిల్లలకు అదేస్థాయిలో ఆటపాటలతో నేర్పిస్తారన్నారు. ఈ విధానంతో అంగన్‌వాడీలకు పిల్లలు ఎక్కువగా వచ్చేఅవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మహేశ్వరి, మల్లేశ్వరి , అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణ మండల కార్యవర్గం ఎన్నిక

మద్దూరు: కొత్తపల్లి మండలంలో నాయీబ్రాహ్మణ నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా సత్యనారాయణను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాటాడుతూ.. మనమందరం కలిసికట్టుగా ఉండి సమస్యల సాధనకోసం కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల నాయీబ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయ ముట్టడి భగ్నం



బీజేపీ జిల్లా అధ్యక్షుడిని గృహనిర్బంధం చేస్తున్న పోలీసులు

నారాయణపేట రూరల్ : బీజేపీ బుధవారం నిర్వహించతలపెట్టిన ఎమ్మెల్యే కార్యాలయ ముట్టడిని పోలీసులు భగ్నం చేశారు. ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు జిల్లాలోని అన్నిపీఎస్‌లను అలెర్ట్‌చేసి స్థానిక పోలీసుల సాయంతో బీజేపీనాయకులను అరెస్ట్ చేయడం, గృహనిర్బంధం చేపట్టారు. దీంతో ఎవరు బయటకు రాలేకపోయారు. ఎస్పీతోపాటు పలువురు పోలీసులు బందోబస్తు విధుల్లో పాల్గొన్నారు.

కోస్గి: కొడంగల్‌లోని ఎమ్మెల్యేక్యాంప్ కార్యాలయం ఎదుట బుధవారం మండల బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ కొటకొండ రాము మాట్లాడుతూ.. తొమ్మిదిన్నరేళ్ల కాలంలో నిల్వనీడలేని పేదలకు ఒక్కడబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.